www.methukuseema news Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | శనివారం | 19 అక్టోబర్ 2024


Published from : Hyderabad,Sanagareddy పేజీలు :05 వేల : 5.00




## మేం పోలీసులం కాదంటూ...

## ఆర్బీఐ గవర్నర్ ఆసక్తికం వ్యాఖ్యలు

- పోలీసుల మాదిరి వ్యవహరించలేమన్న శక్తికాంతదాస్
- మార్కెట్‌పై నిఘా మాత్రమే ఉంచుతామని వెల్లడి
- అవసరమైన సమయంలో నియంత్రణ చర్యలు చేపడతామన్న ఆర్బీఐ


2

## మూసీ మురికి కూపంగా మారడానికి కారణం కాంగ్రెస్ టీడీపీ ప్రభుత్వాలే - కేటీఆర్

- మూసీపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- తాము మూసీని కరకట్టలతో కాపాడాలని భావించామన్న కేటీఆర్
- మురికికూపంగా మారడానికి గత ప్రభుత్వాలే కారణమన్న రేవంత్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నట్లు వెల్లడి
- మూసీ విషయంలో రేవంత్ రెడ్డి అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని విమర్శ



హైదరాబాద్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ మురికి కూపంగా మారడానికి సింహభాగం కాంగ్రెస్ ప్రభుత్వాలు కారణమైతే, మిగతా 2 లో..

## గ్రూప్ 1 మెయిన్స్ కు

# గ్రీన్ సిగ్నల్



## సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన హైకోర్టు డివిజన్ బెంచ్

### వాయిదా కోరుతూ వేసిన పిటిషన్ల డిస్మిస్ - యదాతథంగా పరీక్ష నిర్వహణ

హైదరాబాద్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష రాసే అభ్యర్థులకు రాష్ట్ర హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది . గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరీక్షలు వాయిదా వేయాలన్న గ్రూప్ - 1 అభ్య ర్థుల రిట్ అప్పీల్ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సమర్థిం చింది. దీంతో ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్షాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 31,383 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఆంక్షలు అధికారులు విధిం చారు. పరీక్షా కేంద్రాల వద్ద ఐదుగురికన్నా ఎక్కువ మంది గుమికూడరాదని హెచ్చరించారు. ఇదిలా ఉంటే.. తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని ప్రధాన న్యాయమూర్తికి

### హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రహించిన గ్రూప్ 1 అభ్యర్థులు

తమ ఆశ్రయించిన గ్రూప్-1 అభ్యర్థులు న్యాయవాది వివరించారని విద్యార్థులు చెప్పారు.సోమవారం రోజు మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రకటిస్తూ విచారణను వాయిదా వేశారు. జీవో 55నే అమలు చేయాలని విద్యార్థు లంతా కోరినా.. సీఎం పెడచెవిన పెట్టారని గ్రూప్ 1 అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. సుప్రీంకోర్టు మొట్టికాయలు కొట్టించుకోక ముందే ప్రభుత్వం దిగివచ్చి జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా గురించి మాట్లా డుతున్న సీఎం.. జీవో 29 వల్ల నష్టపోయే విద్యార్థుల గురించి ఎందుకు స్పందించడం లేదని గ్రూప్ 1 అభ్యర్థులు నిలదీస్తున్నారు. హైదరాబాద్ అశోక్ నగర్ లో ఇప్పటికే పోలీసులు దాడులు చేస్తున్నారని గ్రూప్ 1 అభ్యర్థులు వాపోయారు. గ్రూప్ 1 చదివే విద్యార్థులపై దాడులు చేస్తూ.. పోలీస్ స్టేషన్లో ఉంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు గ్రూప్ 1 మెయిన్స్ రద్దు చేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ 2.0 ఉద్యమాన్ని మళ్లీ చూస్తారంటూ రేవంత్ సర్కార్ ను విద్యార్థులు హెచ్చరించారు. జీవో 29 గ్రూప్ 1 విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. సీఎం మొండిగా ఎందుకు వెళ్తున్నారో చెప్పాలన్నారు. రా జ్యాంగాన్ని కాపాడాలని రాహుల్ గాంధీ చెప్తుంటే, రేవంత్ రెడ్డేమో ఆ స్ఫూర్తిని తుంగలో తొక్కేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 లో కేసీఆర్ జీవో 55 తెచ్చారని.. గ్రూప్ 1 లో రిజర్వే షన్లు అమలు అయ్యేలా తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 29 తీసుకొచ్చారని.. దీని వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో న్యాయం జరుగుతుందనే ఆశాభావం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వచ్చి విద్యార్థులతో మాట్లాడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## స్కిల్స్ యూనివర్శిటీకి అదానీ భారీ విరాళం

### సీఎం రేవంత్‌కు రూ. 100 కోట్లు అందించిన అదానీ గ్రూప్ గౌతమ్ అదానీ



హైదరాబాద్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : విద్యార్థులు, యువతలో నైపుణ్యాలను మెరుగుపరిచి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పారిశ్రామిక సంస్థల భాగస్వామ్యంతో నెలకొల్పిన యంగ్ ఇండియా తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీకి ప్రఖ్యాత అదానీ గ్రూప్ రూ. 100 కోట్ల విరాళం అందించింది. అదానీ గ్రూప్ చైర్‌పర్సన్ గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ ఫౌండేషన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఈ మేరకు విరాళం చెక్కును అందజేశారు. నైపుణ్యాభివృద్ధి, యువత సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు నిరంతర మద్దతు ఉంటుందని గౌతమ్ అదానీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇతర అధికారులు కూడా ఉన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం స్కీంలో 100 కోట్ల మంది మహిళలు ప్రయాణించారు!

- ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో పథకాన్ని అమలులోకి తెచ్చామన్న మంత్రి
- తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులకుప్పగా మార్చిందని విమర్శ
- ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామన్న పొన్నం ప్రభాకర్


2 లో..

## సంగారెడ్డి జిల్లాలో జోరుగా

# కల్తీకల్లు దందా!

- 16 సంవత్సరాల నుండే కల్తీ కల్లుకు అలవాటు పడ్డ యువకులు - జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన కృత్రిమ కల్లు దుకాణాలు - కల్లు దుకాణాల పట్ల కళ్ళు మూసుకొని డ్యూటీల చేస్తూ మామూలు తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు - ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు నిజాయితీగా డ్యూటీలు చేసి కల్తీకల్లు దుకాణాలను సీజ్ చేసి తమ కుటుంబాలను కాపాడాలంటూ వేడుకుంటున్నా యువకుల తల్లిదండ్రులు



మిగతా 2 లో..


## టైమ్... డేట్ మీరు నిర్ణయిస్తారా?

## నన్ను నిర్ణయించమంటారా?

### - రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్



హైదరాబాద్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సవాల్ విసిరారు. ఉదయం తొమ్మిది గంటలకు గన్‌మన్‌లు లేకుండా మూసీ పరీవాహక ప్రాంతం వద్దకు, ఆ తర్వాత కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్‌కు వెళ్దామని... అక్కడి వారిని కలిసి మాట్లాడుదామన్నారు.ఈ రోజు కుదరదంటే టైమ్... డేట్ మీరు నిర్ణయిస్తారా? నన్ను నిర్ణయించమంటారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్న పెట్టిన ప్రెస్ మీట్‌పై ఆయన తీవ్రంగా స్పందించారు."ముఖ్యమంత్రికి నేను ఛాలెంజ్ విసురుతున్నాను. మీరు డేట్ నిర్ణయిస్తారా? నన్ను నిర్ణయించమంటారా? పోదాం... రేపు రమ్మంటే ఉదయం తొమ్మిది గంటలకు మీ ఇంటికి వస్తాను... లేదు మీకు ఏదైనా బిజీ షెడ్యూల్ ఉందంటే ఇంకో డేట్ టైమ్... మీరే ఇవ్వండి. కారు నేనే డ్రైవింగ్ చేస్తాను. నువ్వు పక్కన కూర్చో... ఇద్దరమే వెళ్దాం... మిగతా 2 లో..

# సంగారెడ్డి జిల్లాలో జోరుగా కల్తీకల్లు దందా!

సంగారెడ్డి,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : ఒకప్పుడు దసరా దీపావళి సంక్రాంతి క్రిస్టమస్ లాంటి ఏ పండుగలు వచ్చినా ఇంటికి బావలు వచ్చినా బామ్మర్దులు వచ్చిన ప్రేమతో తాళ్లల్లకి వెళ్లి చెట్టు నుండి డైరెక్ట్ గా దొరికే ఈతకల్లు గాని తాటికల్లు గానీ ఒక ఒక ఒక మగ్గు తాగితే ఆ బావ బామ్మర్దుల ప్రేమలు గానీ చుట్టాల ప్రేమను గాని ఆప్యాయంగా ఎంతో బాగుండేవి. కానీ ఇప్పుడు ఆ సీన్ రివర్స్ అయింది. ఈత చెట్లు గీచే వాళ్ళు లేరు, ఆ ఈత కళ్ళ అమ్మేవారు లేరు ,తాటిచెట్లు గీచేవారు లేరు ఆ తాటికల్లు అమ్మే వరు లేరు. కానీ గ్రామ గ్రామాల్లో మాత్రం కల్లు దుకాణాలు ఉంటాయి. మరి ఈ కల్లు ఎక్కడి నుంచి వస్తుంది. అని ఎప్పుడైనా ఆలోచించారా. మన మెతుకు సీమ పాత్రికే మిత్రులందరికీ మన పత్రిక ద్వారా పూర్తి సమాచారం మీకు అందిస్తున్నాము చదవండి. అయితే ఇప్పుడున్న కాలంలో చెప్పు నరకడం ద్వారా కానీ ఈత చెట్లు తాటి చెట్లు కరువయ్యాయి. ఒకవేళ ఉన్నా గౌడనలు ఓపికలు లేవు. కాబట్టీ మన గ్రామాలలో సప్లై అయ్యే కల్లు లో గుల్ఫారం కలిపి ఆదేచ్ఛగా విక్రయిస్తున్నారు. కూలి పనులు చేసుకునే వారు, రోజంతా కాయ కష్టం చేసేవారు రాత్రి నిద్ర కోసం కల్లు తాగుతారు. అయితే ఈ కల్లును డైజోఫామ్, క్లోరోఫామ్, ఈస్ట్ లాంటి రసాయనాలతో తయారు చేస్తున్నారు. మద్యం కంటే తక్కువ ధరకు దొరుకుతున్న ఈ కృత్రిమ కల్లుకు 16 17 18 సంవత్సరాల



యువకులు ఈ కల్లుకు బానిస అయ్యి మత్తులో మునిగి తేలుతున్నారు. గ్రామాల్లో అడుగడుగునా కృత్రిమ కల్లు దుకాణాలు విలిచి సామాన్య ప్రజలకు రోజు కృత్రిమ కల్లు దుకాణాలు తెలిసి సామాన్య ప్రజలకు రోజు ఈ కృత్రిమ కల్లు తాగడం అలవాటుగా మారింది. రోజువారి కూలీల నుంచి జాబులు చేసే వారి వరకు



కల్తీకల్లుకు బానిసలు అవుతున్నారు. రోజంతా పనిచేసే గుల్ఫారం కల్లు తాగితే నిద్ర వస్తుందని కొందరు అలవాటుగా మార్చుకున్నారు. అక్టోబర్ నెల వచ్చింది అంటే కొన్ని దుకాణాలకు కొత్త యజమానులు వస్తారు. అయితే వీళ్ళు ఎక్సైజ్ పోలీసులకు కానీ వీడీసీలకు గానీ డబ్బు కడితే చాలు వారు ఏవి అమ్మిన పట్టించుకునే వారు కరువయ్యారు. నిత్యం కల్తీకల్లు తాగేవారు ఒకరోజు అది దొరకకపోతే వింతగా ప్రవర్తిస్తారు. ఈ కల్లు ఒకరోజు తాగకపోతే ఫిట్స్ వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయని డాక్టర్లు చెబుతున్నారు.

**ఈ కల్లు దుకాణాలపై చర్యలు శూన్యం**

గ్రామాల్లో గుల్ఫారం కృత్రిమ కళ్ళు తయారు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. కళ్ళు దుకాణాల యజమానులు అందజేసే మాములు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ ఏ కల్లు దుకాణంలోనైనా నాయనా ఈ కల్తీకల్లు వల్ల ఎవరికి ఏమన్నా అయినా గ్రామస్తులు ఆ పరిస్థితి చూసి స్థానిక పోలీస్ స్టేషన్కు ఫోన్ చేసి చెప్తే అక్కడికి స్థానిక పోలీసులు వచ్చి చూసి చూడనట్లు మామూళ్లు ముడుతున్నట్లు పలువురు గ్రామస్తులు సమాచారం. దీంతో కల్లు బట్టిల్లో తనిఖీలు చేసేవారే కరువయ్యారు.

**నాశనం అవుతున్న యువకుల జీవితాలు**

యువకులు 16 17 18 నుండి 35 వయసు వచ్చేంతవరకు కల్లుకు అలవాటు పడి వారి సంసారాలు నాశనం అవుతున్నాయి. కొత్తగా పెళ్లి చేసుకున్న వారు కూడా అబ్బాయి కల్లు తాగితే భార్య భర్తల మధ్య గొడవలు జరిగి విడాకుల వరకు వస్తున్నాయని సమాచారం. సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలో సుమారుగా ఇక్కడే ఒక 13 కల్టికల్లు దుకాణాలు ఉన్నాయని మెతుకు సీమ పత్రికకు సమాచారం అందింది. ఈ ఒక్క గ్రామమే కాకుండా కొండాపూర్ సదాశివపేట సంగారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్యాకెట్లలో కూడా కల్లు అమ్ముతున్నారు. ఇది మానవాళికి ఎన్నటికైనా ముప్పే కాబట్టి సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ పోలీస్ అధికారులు వెంటనే ఈ కళ్ళు దుకాణాల పైన దాడులు చేసి లైసెన్సులు ఉన్నాయా లేవా అని చెక్ అందులో ఏమి కలుపుతున్నారు ఈ మత్తు పదార్థాలు ఎక్కడ నుంచి వస్తున్నాయి అని పూర్తిస్థాయిలో విచారణ చేసి మన సంగారెడ్డి జిల్లా ప్రజలను కాపాడాలని సంగారెడ్డి జిల్లా లోని యువకుల తల్లిదండ్రులు వారి భార్యలు కోరుతున్నారు.



## మూసీ మురికి కూపంగా మారడానికి కారణం కాంగ్రెస్ టీడీపీ ప్రభుత్వాలే

మొదటిపేజీ తరువాయి కొద్దిభాగం టీడీపీ ప్రభుత్వానిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ భవన్‌లో మూసీపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తాము మూసీ నదిని కరకట్టలతో కాపాడాలని భావించామన్నారు.మూసీ మురికికూపంగా మారింది బీఆర్ఎస్ హయాంలో కాదన్నారు. మురికికూపంగా మారడానికి గత ప్రభుత్వాలు కారణమన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నానని చురక అంటించారు. మూసీ సుందరీకరణ కోసం లక్షన్నర కోట్ల రూపాయలు పెట్టి దోపిడీ చేయాల్సిన అవసరం లేదని విమర్శించారు. మూసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేయాలనుకుంటోంది బ్యూటిఫికేషన్ కాదని...లూటిఫికేషన్ అని ఆరోపించారు. మూసీ సుందరీకరణ అనే పదం తొలుత ఉపయోగించింది రేవంత్ రెడ్డే అన్నారు. కానీ ఇప్పుడు మూసీ ప్రక్షాళన అని చెబుతున్నారని మండిపడ్డారు. మూసీ విషయంలో రేవంత్ రెడ్డి అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారన్నారు. నేవీ రాడర్ కేంద్రంతో మూసీకి ఉరి వేయాలని చూస్తున్నారని ఆరోపించారు.నాచారం, జీడిమెట్ల, బాలానగర్, మల్లాపూర్ నుంచి కొన్ని వ్యర్థాలు 90 శాతానికి పైగా మూసీలో కలుస్తున్నాయని తెలిపారు. కాలుష్యం బారినపడి మురికికూపంగా మారిన భారతదేశ నదుల్లో మూసీ అగ్రభాగాన ఉందన్నారు. 2015 నివేదికనే ఈ విషయం చెబుతోందని, తాము అధికారంలోకి వచ్చింది 2014లో అని గుర్తు చేశారు. ఏడాది కాలంలోనే తాము మురికికూపంగా మార్చలేదన్నారు. 1908లో వరదలు వచ్చినప్పుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య డిజైన్ చేసిన రిజర్వాయర్లు, పార్కులు తప్ప... ఆ తర్వాత కేసీఆర్ వచ్చే వరకు ఏ ప్రభుత్వమూ మూసీకి సంబంధించి ప్రయత్నాలు మొదలు పెట్టలేదన్నారు. కేసీఆర్ వచ్చాక సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రిపోర్ట్ తెప్పించుకున్నట్లు చెప్పారు. బీవోడీ, సీవోడీ ఈ రెండింటిలో కూడా మూసీ ప్రమాదకరస్థాయిలో ఉందని నివేదికలు వెల్లడించాయన్నారు. 2016 దాకా మున్సిపల్ మినిస్టర్‌గా కేసీఆర్ ఉన్నారని, ఆ తర్వాత తాను బాధ్యతలు చేపట్టానన్నారు. కేసీఆర్ మార్గదర్శకత్వంలో అక్కడ ఉండే పరిస్థితులను అధ్యయనం చేసి పునరుజ్జీవం, సుందరీకరణ చేసే విధంగా సంకల్పించామన్నారు.

## మేం పోలీసులం కాదంటూ... ఆర్బీఐ గవర్నర్ ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : ఆర్బీఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) మార్కెట్‌పై నిఘా మాత్రమే ఉంచుతుందని, కానీ పోలీసుల మాదిరి వ్యవహరించలేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫైనాన్షియల్ మార్కెట్‌పై గట్టి నిఘా మాత్రం ఉంటుందని స్పష్టం చేశారు. అవసరమైన సమయంలో నియంత్రణ చర్యలు చేపడతామన్నారు. నవీ ఫిన్‌సర్వ్ లిమిటెడ్ సహా నాలుగు సంస్థలు రుణాలు మంజూరు చేయకుండా ఆర్బీఐ నిన్న ఆంక్షలు విధించింది. మరుసటి రోజే ఆర్బీఐ గవర్నర్ ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కాగా, అక్టోబర్ 21వ తేదీ నుంచి కొత్త రుణాలను మంజూరు చేయవద్దని నవీ ఫిన్‌సర్వ్ సహా నాలుగు సంస్థలను ఆర్బీఐ ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు వెల్లడి కావడంతో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది.

## ఉచిత బస్సు ప్రయాణం స్కీంలో 100 కోట్ల మంది మహిళలు ప్రయాణించారు!


హైదరాబాద్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా ఇప్పటి వరకు దాదాపు 100 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 48 గంటల్లోనే ఈ పథకాన్ని అమలులోకి తెచ్చామన్నారు. గద్వాలలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పులమయంగా మార్చారని బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించారు. ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పును తెలంగాణపై మోపారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఏర్పడే నాటికి రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రానివారు స్థానిక కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. రూ.2 లక్షల లోపు రుణమాఫీకి కట్టుబడి ఉన్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామన్నారు. పాలమూరు ప్రాజెక్టుపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

## టైమ్... డేట్ మీరు నిర్ణయిస్తారా? నన్ను నిర్ణయించమంటారా?:

### -రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్

మొదటిపేజీ తరువాయి కదా... అక్కడి నుంచి నేరుగా మూసీ పరీవాహక ప్రాంతం వద్దకు వెళ్లి... అక్కడి బాధితులను కలుద్దాం... అక్కడి నుంచి కొండపోచమ్మ సాగర్‌కు వెళదాం... అక్కడి నుంచి మల్లన్న సాగర్ వద్దకు వెళదాం... అక్కడి నుంచి రంగనాయక సాగర్ వెళదాం... రేపు వెళదామా? ఎల్లుండి వెళదామా? రేపు ఉదయం తొమ్మిది గంటలకు నేను రెడీ" అని సవాల్ చేశారు.అబద్ధమే ఆశ్చర్యపడేలా రేవంత్ రెడ్డి నిన్న ప్రెస్ మీట్ పెట్టారని విమర్శించారు. సీఎం ఎలాంటి ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మూసీకి ఆయన ఇచ్చిన నిర్వచనాలు విని జనం నవ్వుకుంటున్నారన్నారు. ప్రెస్ మీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఏఐ టెక్నాలజీని చూపించారన్నారు. నీటితో కళకళలాడేలా నదిని బాగు చేయడమే పునరుజ్జీవమన్నారు. రివర్ ఫ్రంట్ అంటే ఏమిటి? దాని స్టంట్ ఏమిటో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు.నదిని శుభ్రం చేయడం నుంచే పనులు ప్రారంభం కావాలన్నారు. మూసీ సుందరీకరణలో భాగంగానే తాము 31 ఎస్టీపీలు నిర్మించామని తెలిపారు. మూసీలో పారిశ్రామిక వ్యర్థాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అసలు పని వదిలిపెట్టి హైడ్రా పేరుతో ఇళ్లు కూల్చడంపై దృష్టి సారించారని మండిపడ్డారు.

## హాట్ టాపిక్‌గా మారిన దుబ్బాక రాజకీయం




హైదరాబాద్,అక్టోబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : ఈ మధ్య కాలంలో ఆ నియోజకవర్గ రాజకీయం ఎప్పుడు హాట్ టాపిక్ గానే ఉంటుంది. అక్కడ ఉన్న మూడు పార్టీల నేతలు ఢీ అంటే ఢీ అని వ్యవహరిస్తూ. ఎవరికి వారు తగ్గేదేలే అన్నట్లుగా మారడంతో ఆ నియోజచర్గంలో నిత్యం ఏదో ఒక రచ్చ నడుస్తూనే ఉంది. తాజాగా ప్రోటోకాల్ రచ్చతో మరోసారి వార్తల్లోకి వచ్చిందా నియోజకవర్గం. ఇంతకీ ఏంటా నియోజకవర్గం, కథేంటో ఇప్పుడు తెలుసుకుందాం..అప్పటి టీఆర్ఎస్ పార్టీ ఓటమి మొదలైన దుబ్బాక నియోజకవర్గం ఇప్పుడు పొలిటికల్‌గా హాట్ టాపిక్‌గా మారింది. దుబ్బాక రాజకీయం రోజు రోజుకు రసవత్తరంగా మారుతోంది. అక్కడ ఏ పార్టీ ప్రోగ్రాం జరిగిన ఎదో ఒక గొడవ జరగడం వార్తల్లోకి ఎక్కడం పరిపాటిగా మారుతోంది. గొడవలు ఎందుకులే మన పని మనం చేసుకుందాం అనే లీడర్ అస్సలు కనిపించడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇక ఇక్కడ ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందని ఇటీవల జరిగిన సంఘటనలు చూస్తుంటే అర్థమవుతోంది. ఈ మూడు పార్టీల నేతలకు క్షణం కూడా పడడం లేదు. దీంతో ఎవరికి వారు ప్రోగ్రాం చేసుకున్న ఎదో ఒక రకంగా గొడవ జరుగుతూనే ఉంది. ఈ నియోజకవర్గ పరిధిలో ఏ పార్టీ ప్రోగ్రామ్ అయిన జరుగుతుంది అంటే ఇక్కడ ఉన్న పోలీస్‌లకు టెన్షన్ మొదలవుతుంది. ఎప్పుడు ఏ గొడవ జరుగుతుందో అని పోలీసులు సైతం టెన్షన్ పడే పరిస్థితి నెలకొంది.ఇక రానురాను ఈ గొడవలు పెరుగుతూనే ఉన్నాయి కానీ తగ్గడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రోటోకాల్ వివాదం తీవ్ర స్థాయిలోకి వెళ్లిందట. మొన్నటికి మొన్న ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ఓ కార్యక్రమానికి వస్తే కూడా అక్కడ ప్రోటోకాల్ రగడ జరిగింది. నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సభ వేదిక పైకి ఎక్కగానే బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున్న గొడవకు దిగారు. మరో వైపు బీజేపీ నేతలు కూడా పెద్ద ఎత్తున్న నినాదాలు చేయడంతో ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ప్రోగ్రాం మధ్యలో నుండే వెళ్లిపోవాల్సిన పరిస్థితి వచ్చింది.కాగా ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభకర్ రెడ్డి.. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఇద్దరికి ఒకరు అంటే ఒకరికి అసలు పడడం లేదని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. వీరికి తోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కూడా వీరితో ఉప్పు నిప్పు లాగే ఉంటున్నారని, అందుకే ఈ నియోజకవర్గ పరిధిలోని ఈ మూడు పార్టీల కార్యకర్తలు కూడా వారి వారి నేతల తీరుగానే ఉంటున్నారని చర్చ నడుస్తోంది. అందుకే ఇక్కడ ఉన్న మూడు పార్టీల మధ్య ఎప్పుడు ఎదో ఒక గొడవ జరుగుతూనే ఉంది.మొన్నటికి మొన్న దుబ్బాకలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పర్యటనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహం చూపించారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం నెలకొని తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. దుబ్బాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కాన్వాయ్‌ని అడ్డుకునేందుకు ప్రయత్నించారని, బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. అంతటితో ఆగకుండా కాంగ్రెస్ నాయకులకు పోటీగా రంగంలోకి దిగారు. శివాజీ చౌక్ వద్దకు ఎమ్మెల్యే కాన్వాయ్ వస్తుండగా..కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు స్పందిస్తూ కాంగ్రెస్‌కు, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలి

**- నారాయణఖేడ్ మండల నోడల అధికారి మన్మథ కిషోర్**




నారాయణఖేడ్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఉన్నతిని ఆకాంక్షించే మనసున్న మారాజులంతా ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి సహకరించాలని నారాయణ ఖేడ్ మండల నోడల అధికారి మన్మథ కిషోర్ అన్నారు. శుక్రవారం ఖేడ్ మండల పరిధిలోని ర్యాలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులందరికీ శ్రీకర ఫౌండేషన్ వ్యవస్థాపకులు వినుష , సామాజిక కార్యకర్త చంద్రశేఖర్ ఆచార్య సహకారంతో రూ. 30 వేల విలువగల స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమాజాభివృద్ధి విద్యాభివృద్ధి తోనే సాధ్యమని, అందుకోసం స్వచ్ఛంద సంస్థలు మన నారాయణఖేడ్ ప్రాంతం విద్యాభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యా సామాగ్రి అందించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను ఉపాధ్యాయుల ఆశీస్సులతో విద్యార్థులు విద్యాభ్యాసంలో ముందుకు సాగాలన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగసుజాతరాణి, నిజాంపేట్ మండల విద్యాధికారి రాములు, సామాజిక కార్యకర్త చంద్రశేఖర్ ఆచార్య, లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు, ఉపాధ్యాయులు వినయ్ కుమార్, విజయ్ కుమార్ స్వామి, పర్లాల్, సంతోషమ్మ, సక్రూ, సరిత తదితరులు పాల్గొన్నారు.

---

## కష్టాల కడలిలో కస్తూర్బా గాంధీ పాఠశాల


- ఇక్కడ అంతా ప్రిన్సిపాల్ ది ఇష్టరాజ్యం
- విద్యార్థులకు నాసిరకం భోజనం అందిస్తున్న సిబ్బంది
- భోజనం విషయంలో ఎవరైనా విద్యార్థులు ప్రశ్నిస్తే అట్టి విద్యార్థులపై ప్రిన్సిపాల్ మండిపడుతున్నారు
- కుళ్లిపోయిన కూరగాయలు నాసిరకంగా ఉన్న కూరగాయలు వండి పెడుతున్నారు
- అట్టి ఆహారం తిని పలు రకాల అనారోగ్యాలకు గురవుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ముఖ్యంగా మహిళల కోసం కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాలను ఏర్పాటు చేశారు కానీ అక్కడి పాఠశాలలో దూర ప్రాంతాల నుండి వచ్చిన మహిళా విద్యార్థులు తీవ్ర నరకాయాదన అనుభవిస్తున్నారు ఎందుకంటే ఇట్టి పాఠశాలలో మెరుగైన విద్య వైద్యం తోపాటు మెరుగైన వైద్యం ఇక్కడి పాఠశాలలో దొరుకుతుందని ఇతర జిల్లాల నుండి తమ కన్నా తండ్రులను వదులుకొని ఈ పాఠశాలలో చేరమన్నారు కానీ ఈ పాఠశాలలో తీవ్ర అవినీతి జరుగుతుందని పలు గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఇట్టి పాఠశాలలో కేవలం ఇక్కడ నిధులు నిర్వహిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ తమ పట్ల ఎలాంటి శ్రద్ధ తీసుకోవడమే కాకుండా కనీసం విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించడంలో ఈ పాఠశాల ప్రిన్సిపాల్ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని పలు గ్రామాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి విద్యార్థులకు కావలసిన అన్ని రకాల సామాగ్రిని ప్రతి నెల నెల విద్యార్థులకు కావలసిన అన్ని రకాల వస్తువులను ప్రభుత్వం సరఫరా చేస్తుంది కానీ ఇక్కడున్న ప్రిన్సిపాల్ ప్రభుత్వం పంపించిన సరుకులను విద్యార్థులకు సకాలంలో అందజేయకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు ఇకముందు ఇలాంటి పాఠశాల ప్రిన్సిపాల్ ను ఇక్కడి నుండి వెంటనే ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని పలు గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు లేనియెడల ఇట్టి పాఠశాలలో విద్యను అభ్యాసిస్తున్న తమ పిల్లల పట్ల బాగోగులు చూసుకునే ప్రెస్ పాలే ఇలా వ్యవహరిస్తే మరి కిందిస్థాయి సిబ్బంది ఏమి చేస్తారు కావున పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాల కళాశాల బాగోగులు చూసుకునే ప్రిన్సిపాల్ ఇక తమకు వద్దని అట్టి స్థానంలో వేరే ప్రిన్సిపాల్ ను నియమించి తమ పిల్లలా భవిష్యత్తును బాగుపరచాలని అయ్యా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు అప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోతే తమ ఆందోల్ నుండి పోటీ చేసి గెలిచిన తమ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అయినా దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకు వెళ్తామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

---

## అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

పుల్కల్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని న్యూ ఓన్నపూర్ జాతీయ రహదారి పక్కన మహిళ అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన సంగారెడ్డి జిల్లా చౌటాకూర్ మండలం న్యూ ఓన్నాపురం వద్ద చోటుచేసుకుంది. న్యూ ఓన్నాపురం శివారులో నాందేడ్ అకోలా 161వ జాతీయ రహదారి పక్కన ఉన్న పొదల్లో మహిళ అనుమానాస్పద స్థితిలో మరణించడం స్థానికంగా కలకలం రేపింది. మృతురాలు గంగోజిపేట గ్రామానికి చెందిన మమతగా స్థానికులు గుర్తించారు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. విషయం తెలుసుకున్న మృతురాలి కుటుంబ సభ్యులు ఘటన స్థలం వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. తన కూతురు చేతిలో బస్తాతో వెళ్లడం అక్కడి స్థానికులు గమనించారని మృతురాలి తల్లి తెలిపింది. అనంతరం ఫోన్ చేసిన తన ఫోన్ అందుబాటులోకి రాకపోవడంతో తన ఆచూకీ లభించలేదని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించమని పుల్కల్ పోలీస్ లు తెలిపారు.

## సేంట్ జోసెఫ్ హై స్కూల్లో జూనియర్ బాయ్స్ సెలక్షన్ ట్రయల్స్



సదాశివపేట్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డిసంగారెడ్డి జిల్లా అత్య పాత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు 17తేదీ అక్టోబర్ సేంట్ జోసెఫ్ హై స్కూల్ సంగారెడ్డి లో జూనియర్ బాయ్స్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించడం జరిగింది . సంగారెడ్డి జిల్లా నుంచి వివిధ ఇరవై మండల్ నుంచి 40 విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ మంత్ 20 తేదీ నా స్టేట్ లెవల్ సెలక్షన్ ట్రయిల్స్ హైదరాబాద్ లో జరుగుతుంది అదులో మాన సంగారెడ్డి జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు పాల్గొనడం జరుగుతుంది.... స్టేట్ లో సెలక్షన్ అయిన విద్యార్థులు జాతీయ స్థాయి లో పాల్గొనడం జరుగుతుంది...అని సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు విజయ్ నాయక్.. జనరల్ సెక్రటరీ ప్రకాష్ జాయింట్ సెక్రటరీ వశిరం ట్రెసరి సురేష్ తెలిపినారు.

---


## ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానాలు తప్పవు




నారాయణఖేడ్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ చెత్తవేస్తే జరిమానాలు తప్పవని నారాయణఖేడ్ మున్సిపల్ శానిటేషన్ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలోని సువర్ణ థియేటర్ రోడ్డు గుండా చెత్తవేసిన దుకాణ యజమానుల చే చెత్తను ఎత్తివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు పట్టణంలో రోడ్లపై చెత్తను వేయకుడాని దుకాణ యజమానులకు సూచించడం జరిగిందన్నారు. చెత్త సేకరణ వాహనంలోనే చెత్తను వేయాలన్నారు. రోడ్లపై చెత్త వేస్తే జరిమానతో పాటు చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.

---

## పిఆర్ టియూ టిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ దరఖాస్తు ఫారంలు అందజేత




రాయికోడ్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయకోడ్ మండల శాఖ పిఆర్ టియూ టి ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని హస్నాబాద్, సింగీతం మరియు రాయికోడ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్సీ ఫారమ్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల మండల విద్యాధికారి అంజయ్యకి కూడా యంఎల్సి నమోదు ఫారంను అందజేయడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులకు సంఘం పక్షాన సభ్యత్వం కూడా అందించడం జరిగిందని మండల శాఖ అధ్యక్షులు యాదవులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అసోసియేట్ అధ్యక్షులు విజయ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మరియు వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

---

## కోర్టులో కేసు ఉండగా రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్య తీసుకోవాలి



నారాయణఖేడ్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : గత ఇరవై ఏళ్ల నుండి కోర్టులో కేసు కొనసాగుతున్న భూమినీ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకుడు గణపతి ఆన్నారు. బాధితులకు న్యాయం చేయాలని శుక్రవారం నాగలిగిద్ద తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మామూలు వత్తులు అధికారులు భూములు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని, కోర్ట్లో కేసులు ఉన్నాయా లేదా అని తనిఖీలు చేయకుండానే నిరుపేదలకు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. బాధితులకు ఎలాంటి సమాచారం లేకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుని బాధితులు , జాగమ్మ, నర్సమ్మ కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల సిపిఐ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

---

## ఈనెల 19 20 తేదీలలో జరిగే సిపిఎం జిల్లా 3 మహాసభలను జయప్రదం చేయండి

**- సి పి ఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్**



సదాశివపేట,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాల సారథి కార్మిక వర్గ పార్టీ అయినా సిపిఎం సంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలు ఈనెల 19 20 తేదీలలో జహీరాబాద్ పట్టణంలో జరుగుతున్నాయని ఈ మాసభల్లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సి పి ఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు. సి పి ఎం సిపిఎం పార్టీ కార్మిక వర్గా పార్టీగా జిల్లాలో కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతుంది. రైతు కూలీ విద్యార్థి యువజన సంస్థలపై నికరమైన పోరాటాలు నిర్వహించిన పార్టీ సి పి ఎం అని అన్నారు ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందు బాగా అన్న నిలబడి ప్రజలకు అండగా ఉంది అన్నారు సిపిఎం సంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలు జహీరాబాద్ పట్టణంలో జరుగుతున్నాయి ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు గారు వీరయ్య గారు హాజరవుతున్నారు .ఈ మహాసభలలో ప్రజలందరూ పాల్గొ ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వెంటే ఉంటా మాజీ జెడ్పిటిసి



నారాయణఖేడ్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తానని బిఆర్ఎస్ పార్టీలోని ఉండి పార్టీ శ్రేయస్సు కోసం పనిచేస్తానని నారాయణఖేడ్ మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ అన్నారు. ఇప్పటివరకు జరిగిన పరిణామాలు ఒక పీడ కలలాగా మర్చిపోతానని ఇకపైనుండి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం నేను సహాయశక్తుల పనిచేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరు కలిసికట్టుగా పనిచేసే రాబోయే ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని కార్యకర్తలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్ విటల్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, పి ఏ సి ఎస్ చైర్మన్ కృష్ణ గౌడ్, నాయకులు ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ - రోడ్లపైనే పారుతున్న మురికి





జహీరాబాద్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ పట్టణంలోని చెన్నారెడ్డి నగర్ కాలనీలో పలుచోట్ల డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ చీటికి మాటికి నిండిపోవడంతో మురికి నీరు రోడ్లపైనే ప్రవహిస్తుండటంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు.గత 20 సంవత్సరాల క్రితమే ఈ కాలనీ ఏర్పాటు జరిగినప్పటికీ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోక పోవడంతో అంతగా అభివృద్ధి జరగకపోగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కాలనీ ఏర్పాటు సమయంలో వెంచర్ యజమానులు అండర్ గ్రౌండ్ లో 6 ఇంచుల పైప్ లైన్ వేసి అక్కడక్కడ మాన్య హోల్స్ నిర్మించారు.ఎప్పుడో వేసిన ఈ అండర్ గ్రౌండ్ పైప్ లైన్ అస్తవ్యస్తంగా మారడమే కాకుండా మ్యాన్ హోల్స్ తరచుగా నిండిపోయి మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్న మునిసిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని సర్వత్ర విమర్శలు వస్తున్నాయి.గతంలో వేసిన డ్రైనేజ్ పైప్ లైన్ తొలగించి దాని స్థానంలో పెద్ద సైజు పైపులు వేసి అవసరమైన చోట నూతనంగా మాన్య హోల్స్ నిర్మించాలని స్థానికులు కోరుతున్న కార్యారూపం దాల్చడం లేదు.దీనికి తోడు ఈ కాలనీ సమీపంలో ఉన్న కూరగాయల మార్కెట్ వల్ల కూడా ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. కుళ్లిపోయిన కూరగాయలను ఈ కాలనీ కొచ్చే రోడ్డు పక్కనే పారవేయడంతో దుర్గంధం వెదజల్లుతుంది.కాగా ఈ చెన్నారెడ్డి నగర్ కాలనీలోని పలు వీధులు ఇప్పటివరకు సీసీ రోడ్లు నోచుకోకపోవడంతో చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతున్నాయి.గత ప్రభుత్వంలో సీసీ రోడ్లు,బీటీ రోడ్డు మంజూరు కోసం నిధులు మంజూరు జరిగిన పనులు మాత్రం చేపట్టలేదు.దీంతో ఈ కాలనీలో ఎక్కడి అభివృద్ధి అక్కడే నిలిచిపోయిందని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా డ్రైనేజ్ వ్యవస్థను బాగుపరిచి అవసరమైన విధుల్లో సీసీ రోడ్లు నిర్మించాలని చెన్నా రెడ్డి నగర్ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## సి పి ఎం సంగారెడ్డి జిల్లా మహాసభల ర్యాలీ, సభను జయప్రదం చేయండి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి జి.జయరాజు పిలుపు



,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ పట్టణంలో సి పి ఎం సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు జహీరాబాద్ ఈనెల 19-20తేదీల్లో జరుగుతున్నాయని, ఈ సందర్భంగా రేపు 19న జరిగే ర్యాలీ, సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు పిలుపునిచ్చారు. మహాసభలు జరిగే శెట్కార్ ఫంక్షన్ హాల్, పట్టంలో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా జయరాజు మాట్లాడుతూ సిపిఎం జిల్లా మహాసభలను ప్రజలు కార్మికులు ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ ప్రణాళికను నిర్మించడం జరుగుతుందని, గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తు ఆందోళన పోరాటాలు ఉద్యమాలను రూపకల్పన చేయటం జరుగుతుందని, ఈ మహాసభలలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటున్నారని, రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభలను జహీరాబాద్ ఏరియా ప్రజానీకం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలు జయప్రదానికి జహీరాబాద్ సిపిఎం కార్యకర్తలు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి రాంచందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం, నాయకులు మహిపాల్, రాజిరెడ్డి, నరేష్, మసి, రాజు, సూరి తదితరులున్నారు.

## శివాజీ యూత్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ జన్మదిన వేడుకలు



రాయికోడ్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని సింగితం గ్రామములో శివాజీ యూత్ ఆధ్వర్యంలో గ్రామ డీలర్ బి రవికుమార్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ లీడర్స్ బి రవికుమార్,పి శ్రీనివాస్,మహేష్, ప్రశాంత్, అర్వింద్ రెడ్డి ,ప్రతాప్ రెడ్డి, శంకర్, వీరేశం, ప్రవీణ్,రఘు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు జరపకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ కమిటీలు వేయడం సరి కాదు

### - బీజేపీ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్



న్యాల్‌కల్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : న్యాల్‌కల్ మండల కేంద్రం లోని గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ కమిటీలు వేయడం సరికాదని వాటికి మరొకసారి సవరణ చేయాలని బిజెపి న్యాల్ కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ రోజు ఇట్టి విషయంపై బిజెపి నాయకులు న్యాల్ కల్ మండజాలం ఎంపీడీవో రాజశేఖర్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవో ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చెందకుండా ఇష్టానుసారంగా కమిటీలు వేయడం సరికాదానికి అన్నారు. ఇందిరమ్మ కమిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లు. ఎలాంటి గ్రామసభలు నిర్వహించకుండా పేర్లను ఎలా నిర్ధారిస్తారని పంచాయతీ కార్యదర్శుల నడవడిక పై ఆరా తీయాలని గ్రామ సభలు నిర్వహించకుండా పేర్లను ఎలా నిర్ధారిస్తారనిప్రశ్నించారు. గ్రామ సభలు లేకుండా కమిటీలు వేస్తే కచ్చితంగా అవకతవకలు, కుంభకోణాలు జరిగే పరిస్థితి ఉండకపోలేదన్నారు. గ్రామసభ ద్వారానే ఇట్టి కమిటీలను వెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన ఎంపీడీవో కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాల్ కల్ మండలం ప్రధానకార్యదర్శి మల్లేష్ గంగ్వర్ మండలం సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి లక్ష్మరెడ్డి నవీన్ కుమార్ శివరాజ్ సునర్ విష్ణు ఉప్పరి మల్లేశం తదితరులు ఉన్నారు.

## జాబ్ పోర్టల్ ను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి



జహీరాబాద్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : జాబ్ పోర్టల్ ను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయి కోటి నర్సింలు తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డా. బి. ఆర్. అంబేద్కర్ సచివాలయం నందు దేశంలోనే మొట్ట మొదటి సరిగా మన రాష్ట్రం లోని వికలాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మరింత చేరువ చేసేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను మంత్రివర్యులు, పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, డా. డి. అనసూయ సీతక్కఈ నెల 14 న ఆవిష్కరించారు అని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దివ్యాంగులకు ప్రైవేటు ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు అన్నారు. ప్రైవేటు ఉద్యోగాల కోసం ఆయా సంస్థల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా జాబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడం హర్షణీయమన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు నలబై వేల రూపాయల నగదు ప్రొత్సహం

### - మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్





జహిరాబాద్ టౌన్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : జహిరాబాద్ పట్టణంలో గల శ్రీ యం బాగా రెడ్డి స్టేడియం లో గత పది రోజులు గా నిర్వహించిన టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ క్రిడాకారులకు మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ నలబై వేల రూపాయలు నగదు ప్రోత్సాహం అందించి అనంతరం బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ కలిసి మెలిసి స్నేహభావంతో ఉండాలని తెలిపారు. గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావలని ఆకాంక్షించారు . ప్రస్తుత పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులు చేయడంలో చూపించే శ్రద్ధ క్రీడలపై ఆసక్తి పెంపొందించడం పై కనబరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలపై మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం, ఏకాగ్రత లభిస్తోందని అన్నారు. అదేవిధంగా స్పోర్ట్స్ కోటాలో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. విజేతలను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు . టోర్నమెంట్ నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు అందించిన జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మెన్



కల్హేర్,అక్టోబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన హన్మండ్లు కుమారుడు కాశిరాం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60,000/- (అరవై వేల)రూపాయల చెక్కును అందించిన గుట్టపు మచ్చేందర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుట్టపు మచ్చేందర్.వారితో పాటుగా మార్డి పి ఏ సీ స్ మాజీ చైర్మన్ గుట్టపు జలెందర్,జి ఎం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు మార్డి గ్రామబి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్న రెడ్డి,బస్వరాజ్,గుట్టపు జ్ఞానేశ్వర్,గుట్టపు శ్రీనివాస్,ఇంద్రనగర్ బి ఆర్ ఎస్ నాయకులు సంగన్న, కొయ్యాలఅంబయ్య,రాజు, శ్రీకాంత్,దామరచెర్ల సాయిలు తదితరులు ఉన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com